


www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
**ఆదివారం** సెప్టెంబర్ 22 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – వర్ష
ఋతువుభాద్రపద మాసం – బహుళ పక్షం
తిథి:పంచమి రా9.21
రకువారం:ఆదివారం(భానువాసరే)నక్షత్రం:భరణి ఉ6.32
దుర్ముహూర్తము:సా4.19 – 5.07అమృతకాలం:రా3.05
– 4.37రాహుకాలం:సా4.30 –
6.00యమగండ/కేతుకాలం:మ12.00 – 1.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 22 వైఎస్ఆర్/కడప ఆదివారం 22 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 22 YSR/KADAPA Sunday, 22 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# సెలబ్రిటీలు, 14వేల మంది ప్రవాసులు

## అమెరికాలో మోదీ ఈవెంట్‌కు ఘనంగా ఏర్పాట్లు



ఇంటర్‌నెట్‌డెస్క్: సెప్టెంబర్ 21. (తరణం బ్యూరో)అమెరికా లోని న్యూయార్క్‌లో సెప్టెంబర్ 22న 'మోదీయూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమం నిర్వహించనున్నారు.కాగా ఈ ఈవెంట్‌కు పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తున్నట్లుగా ఇండో–అమెరికన్ కమ్యూనిటీ ఆఫ్ యూఎస్ఏ( పేర్కొంది. దీనికి నసావు వెటరన్స్ మెమోరియల్ కొలీజియం వేదిక కానుంది. ఈ కార్యక్రమానికి దాదాపు 14వేల మంది హాజరవనుండగా, పెద్దసంఖ్యలో సెలబ్రిటీలు రానున్నారని సమాచారం. 500 మంది కళాకారులు, 350 మంది వాలంటీర్లు, 85 మీడియా వర్గాలు, 40కి పైగా అమెరికా రాష్ట్రాలు ఈ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించనున్నాయని నిర్వాహకులు వెల్లడించారు. ప్రవాస భారతీయులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించనున్నారు.ఈ ఈవెంట్‌లో "ఎకోస్ ఆఫ్ ఇండియా ఏ జర్నీ ఆఫ్ ఆర్ట్ అండ్ ట్రెడిషన్" నిర్వహించనున్నామని ఈవెంట్ కీలక నిర్వాహకుడు సుహాగ్ శుక్లా అన్నారు. ఈ కార్యక్రమం కోసం రెండు వేదికలు ఏర్పాటుచేశామన్నారు. ప్రధాన వేదికపై గ్రామీ అవార్డ్ నామినీ చంద్రికా టాండన్, స్టార్ వాయిస్ ఆఫ్ ఇండియా విజేత ఐశ్వర్య మజుందార్ సహా 382 మంది జాతీయ, అంతర్జాతీయ కళాకారులు వివిధ సాంస్కృతిక కళలు ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. మరో వేదికపై 117 మంది కళాకారుల విశిష్ట ప్రదర్శనలతో కొలీజియంలోకి ప్రవేశించిన వారిని అలరిస్తారని తెలిపారు. 30కి పైగా శాస్త్రీయ, జానపద, ఆధునిక ఫ్యూజన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు.కాగా తొలిసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 2014లో మోదీ న్యూయార్క్‌లో జరిగిన భారీ కమ్యూనిటీ సమావేశానికి హాజరయ్యారు. ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 2019లో టెక్సాస్‌లోని హ్యూస్టన్‌లోని స్టేడియంలో జరిగిన మెగా కమ్యూనిటీ ఈవెంట్‌లో పాల్గొని ప్రసంగించారు. అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం

**: మంత్రి లోకేశ్**



విజయవాడ: సెప్టెంబర్ 21 (తరణం బ్యూరో) ఏపీ రాష్ట్రాభివృద్ధికి భారత పరిశ్రమల సమాఖ్యతో కలిసి పనిచేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు.స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై ఇప్పుడు ఏపీ దృష్టి పెట్టిందని చెప్పారు. వేగంగా అనుమతులు, యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందని వెల్లడించారు. విజయవాడలో సీఐఐ సమావేశంలో లోకేశ్ పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తాం. నెల రోజుల్లో ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తాం. పెట్టుబడుల కోసం మీ వద్దకే మేం వస్తాం. నైపుణ్యం ఉన్న మానవ వనరులు కూడా ఏపీలో సిద్ధం" అని లోకేశ్ అన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు ఎకో సిస్టం..పరిశ్రమల ఏర్పాటుకు శాశ్వతంగా ఒక ఎకో సిస్టం ఉండాలని, అప్పుడే పెట్టుబడులు సుస్థిరంగా వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. హైదరాబాద్‌లోని జినోమ్ వ్యాలీ, ఐటీ కారిడార్లు గతంలో ఏర్పాటు అయ్యాయని, వాటికి రాజకీయాలు, ప్రభుత్వాలతో సంబంధం ఉండదని తెలిపారు. ఏపీలో ఏర్పాటైన కియా లాంటి పరిశ్రమలు కూడా అలాంటివేనన్నారు. గత ప్రభుత్వ హయాంలో సంప్రదాయేతర విద్యుత్ పీపీఏలు రద్దు కావడం.. ఏపీకే కాదు యావత్ భారత దేశంపైనా ప్రభావం చూపిందని విమర్శించారు. పెట్టుబడులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసేందుకు తమ ప్రభుత్వం గట్టి ప్రయత్నం చేస్తోందన్నారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఏపీలో అగ్రి బయోటెక్ క్లస్టర్ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని భారత్ బయోటెక్ ఎండీ సుచిత్ర యెల్లా సూచించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేశ్ అనంతపురంలో దీని ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు.

# ఆ మూడు కుటుంబాలే జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపించాయి

**అమిత్ షా**



శ్రీనగర్: సెప్టెంబర్ 21. (తరణం బ్యూరో)జమ్మూకశ్మీర్‌లోని మెంధార్‌లో నిర్వహించిన ఎన్నికల బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.జమ్మూలో మూడు కుటుంబాల (గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా కుటుంబం) హింసను ప్రేరేపించాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాబట్టి ఆ మూడు పార్టీల( కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ) వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ఎన్నికలు గాంధీ, ముఫ్తీ, ఒమర్ అబ్దుల్లా అనే మూడు కుటుంబాల పాలనను అంతం చేయబోతున్నాయని అమిత్ షా పేర్కొన్నారు. ఈ మూడు కుటుంబాలే ఎన్నోఏళ్లుగా జమ్మూలో ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే, జమ్మూకశ్మీర్‌లో ఎప్పటికీ పంచాయతీ లేదా బ్లాక్ స్థాయి ఎన్నికలు జరిగేవి కావని అన్నారు. "1990ల్లో ఇక్కడి సోదరులు ధైర్యసాహసాలతో బుల్లెట్లను ఎదుర్కొన్నారు. 1947 నుంచి పాకిస్థాన్‌తో జరుగుతున్న ప్రతీ యుద్ధంలో సైనికులు జమ్మూ సరిహద్దుల్లో ఉంటూ దేశాన్ని రక్షిస్తున్నారు" అని అమిత్‌షా సైనికుల త్యాగాలను కీర్తించారు. కేంద్రప్రభుత్వం ఇప్పుడు కశ్మీర్ యువత చేతుల నుంచి తుపాకులు, రాళ్లను తీసేసి, పెన్నులు, ల్యాప్‌టాప్‌లు పట్టుకునేలా చేస్తోందని ప్రశంసించారు. త్వరలో ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలిస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం సరిహద్దుల్లో మరిన్ని బంకర్లను ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. "గతంలో ఇక్కడి పాలకులు పాకిస్థాన్‌ను చూసి భయపడేవారు. కానీ ఇప్పుడు మోదీని చూసి పాకిస్థాన్ భయపడుతోంది. భారత్ పైకి వస్తే ప్రధాని తగిన సమాధానం ఇస్తారని వారికి తెలుసు. అందుకే దేశ సరిహద్దుల్లో కాల్పులు తగ్గుముఖం పట్టాయి" అని షా అన్నారు.జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత మొదటిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. సెప్టెంబరు 18న తొలివిడత పోలింగ్ నిర్వహించగా.. రెండో దశ సెప్టెంబరు 25న, చివరిదశ అక్టోబర్ 1న జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలను అక్టోబర్ 8న వెల్లడిస్తారు.జమ్మూకశ్మీర్‌లో ఇటీవల పర్యటించిన ప్రధాని మోదీ తొలివిడత ఎన్నికల్లో ) భారీగా ఓటింగ్ శాతం నమోదవడంపై హర్షం వ్యక్తంచేశారు. "ఇప్పుడు జమ్మూకశ్మీర్ యువత నిస్సహాయులు కారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన తర్వాత ఇక్కడ అభివృద్ధి వేగంగా జరుగుతోంది. ఇప్పుడు కశ్మీర్ యువత రాళ్లను వదిలి పుస్తకాలు, పెన్నులు పట్టుకుంటున్నారు. వారికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. అంతేకాదు. ఇక్కడి ప్రజలు ఎలాంటి భయం, బెరుకు లేకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారు. రెండో విడతలోనూ మరింత ఎక్కువమంది ఈ ప్రజాస్వామ్య పండుగలో పాల్గొని సరికొత్త రికార్డులు సృష్టించాలి" అని మోదీ పిలుపునిచ్చారు

# తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

**: చంద్రబాబు**



అమరావతి: సెప్టెంబర్ 21 (తరణం బ్యూరో)తిరుమల పవిత్రతకు పూర్వవైభవం తీసుకొస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని హెచ్చరించారు. తప్పు చేసిన వారు చరిత్ర హీనులుగా మిగిలిపోయేలా కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు."తిరుమలకు 200 ఏళ్ల పైబడిన చరిత్ర ఉంది. ఇంట్లో స్వామి వారి లడ్డూ ఉంటే ఇల్లంతా ఘుమఘులాడే వాసన వచ్చేది. అంతటి పవిత్రత, విశిష్టత ఉన్న లడ్డూను కల్తీ చేయడమే కాక జగన్ ఎదురుదాడి చేస్తారా? ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మార్చుకోరా..? స్వామి వారి అన్న ప్రసాదం స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు పెట్టాం. తిరుమల శ్రీవారి విషయంలో నేను ఒకటికి పదిసార్లు ఆలోచిస్తా. స్వామివారి విషయంలో అపచారం తలపెట్టే మాటలు పొరపాటున కూడా చేయం. వాస్తవాలతో భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనే బాధ నాకూ ఉంది. అలాగని గత పాలకులు చేసిన దుర్మార్గాలు చూస్తూ ఊరుకోవాలా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.



22.09_Thur-Tharanam 1-8.qxd 9/21/2024 7:07 PM Page 2



# గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక





కడప సెప్టెంబర్ 22(తరణం క్రైమ్ రిపోర్టర్ )జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పట్టణంలోని ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో డిస్ట్రిక్ట్ నార్కోటిక్ కంట్రోల్ సెల్ (డి.ఎన్.సి.సి), ప్రొద్దుటూరు టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం సంయుక్త తనిఖీలు నిర్వహించారు. జిల్లాలో గంజాయిని పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి రవాణా కు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తనిఖీల్లో డి.ఎన్.సి.సి అధికారులు, టూ టౌన్ పోలీసులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా కేసులో అరెస్ట్

### టూటౌన్ సీఐ బి. నాగార్జున



కడప సెప్టెంబర్ 22 (తరణం క్రైమ్ రిపోర్టర్) కడప నగరంలోని మాసాపేట హిందూ శ్మశాన వాటికలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను కడప టూటౌన్ సీఐ బి. నాగార్జున, ఎస్ఐ ఎస్ కెఎం హుసేన్ అరెస్టు చేసి వారి నుంచి 4.100 కిలోల గంజాయి, రూ.1000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో కడప గంజికుంట కాలనీలో నివాసము టున్న షేక్ సమీర్ అహమ్మద్, అల్మాస్పేటకు చెం దిన ఖాజీ ఆరీఫ్, గరీబ్నా వీధికి చెందిన షేక్ ఖదీర్, మాసాపేట దొరల గోరీల సమీపంలో నివా సముంటున్న తౌతుకులక్ష్మి ఉన్నారు.

# తిరుమల లడ్డు కల్తి నెయ్యిపై సమగ్ర విచారణ జరగాలి

### దోషులు ఎంతటి వారైనా శిక్షించాలి .

కమలాపురం, వేంపల్లి. సెప్టెంబర్ 21.(తరణం విలేఖరి)తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి పైన సమగ్ర విచారణ జరపాలని, దీనిలోని ప్రమేయం ఉన్నటువంటి వాళ్ళు ఎంత పెద్ద వాళ్లేనా, ఎలాంటి హెూదాల్లో ఉన్న తప్పక శిక్షించాలని కడప జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.వి. ప్రసాదరావు కోరారు. శనివారం వేంపల్లిలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ తిరుమల లడ్డు ఎంత పవిత్రమైనది ఆయన అన్నారు. ప్రపంచంలోనే కొన్ని కోట్ల ప్రజల ఆరాధ్య దైవము తిరుమల వెంకటేశ్వర స్వామి అని అలాంటి దేవుడికి అతి ప్రీతికరమైనటువంటి ప్రసాదాల్లో ఈ కల్తీ నెయ్యి వాడటం చాలా దారుణమని అన్నారు. మార్కెట్లో నెయ్యి రేటు ఎంతుంది దానిలో సగం రేట్ కు నెయ్యి సరఫరా చేస్తామంటే ఏ విధంగా సరఫరా చేస్తారనేది ఉన్నత అధికారులు అయినా ఆలోచన చేయాలని ఆ నెయ్యి పైన పరీక్షలు చేపించాలని అన్నారు. లడ్డు తయారీలో కల్తి నెయ్యి వాడారు అని రాష్ట్ర ప్రభుత్వమే దానిని బహిరంగతం చేయడం దేవుని పట్ల ప్రభుత్వానికి ఉండేటటువంటి చిత్తశుద్ధికి నిదర్శమని, అలాగే ఈ కల్తిని వ్యవహారాన్ని సమగ్ర విచారణ జరిపించి దీనిలో ప్రమేయం ఉండే ప్రతి ఒక్కరిని శిక్షించాలని ప్రసాదరావు కోరారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తప్పును ఎవరు చేయకుండా ఉండే విధంగా శిక్షలు ఉండాలని ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఉండకూడదని ఆయన కోరారు.. ఈ సమావేశంలో మురళీ దర్ రావు, సుధాకర్ శర్మ, ప్రసాద్ శర్మ, శేషగిరిరావు, ఈ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

# చదువుతోపాటు క్రీడల లోను రాణించాలి

### - ఒంటిమిట్ట ఎంఈఓ వెంకటసుబ్బయ్య







ఒంటిమిట్ట సెప్టెంబర్ 21 తరణం విలేఖరి ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలలోనూ రాణించాలి అప్పుడే అతని భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని ఒంటిమిట్ట మండలం ఎంఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. జిల్లా పరిషత్ హై స్కూల్ కొత్త మాధవరం లో స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహించడం జరిగింది. చెస్ బ్యాట్మెంటన్, యోగ మరియు వాలీబాల్ క్రీడలలో బాలి బాలికలకు విడివిడిగా పోటీలను నిర్వహించి మండల స్థాయి జట్టును ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప విద్యాశాఖ అధికారి వెంకటసుబ్బయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు దోహదం చేస్తాయని ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని వారు కోరారు. పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని మిగతా పాఠశాలలతో పోలిస్తే కొత్త మాధవరం విద్యార్థులు మరియు క్రీడలలోనూ రాణిస్తున్నారని వారు తెలిపారు. వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు పాఠశాలలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడు సహకరించాలని తెలిపారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వీరితోపాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జిలాని భాష, వెంకటసుబ్బయ్య, సంధాని భాష, శివ లతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రసాయనిక ఎరువులు వద్దు - సహజ ఎరువులే ముద్దు

- గ్రామస్తులతో మానవహారం నిర్వహణ
- వృక్షాలు లేకపోతే వర్షాలు ఉండవు
- పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన
- తమ వంతు కర్తవ్యం గా మొక్కలు పెంచాలి
- చింతరాజుపల్లి ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ




ఒంటిమిట్ట సెప్టెంబర్ 21 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ గ్రామస్తులతో కలిసి శనివారం మానవహారం నిర్వహించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం పై వారికి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ పాల్గొని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు సూచించారు. వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా, తమ కర్తవ్యం గా మసులుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని,, మొక్కల పెంపకంతో గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణంతో పాటు, ఆక్సిజన్ కూడా అందుతుందనితెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ నినాదాలు చేయించారు. వృక్షాలను నరకవద్దని, వృక్షాలను అనవసరంగా నరికినట్లైతే మన చేతులను మనమే నరుకుకున్నట్లని వారికి తెలిపారు. వృక్షాలు ఉండడం వలన కలిగే లాభాలను, వృక్షాలను నరకడం వల్ల కలిగే నష్టాలను వారికి పూస గుచ్చినట్లు వివరించారు. వృద్ధులుగా ఉన్న వారి చేత తమ బాల్యంలో గ్రామాలు ఏ విధంగా ఉన్నాయో, ప్రస్తుతం గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉన్నాయో గ్రామస్తులకు వివరింప చేశారు. గ్రామంలోని పెద్దవారు తాము చిన్ననాటి వాతావరణ పరిస్థితులను ఇప్పటి పిల్లలకు వివరించారు. 40 సంవత్సరాల క్రితం గ్రామాలలో ఎక్కువగా వృక్షాలు ఉండడం వల్ల వర్షాలు అధికంగా పడేవని, ప్రస్తుతము వృక్షాలు లేకపోవడంతో వర్షాలు పడక కరువు ఏర్పడుతున్నదని వారికి వివరించారు. రసాయనిక ఎరువులను వాడడం వల్ల పండే పంటలు తినడం వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని వారికి తెలిపారు. సహజ సిద్ధమైన ఎరువులను వాడడం వల్ల ఎటువంటి వ్యాధులు రావనివారికి వివరించారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ హెచ్ఎం గంగన్న, సాంబయ్య, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

### అమ్మ పేరుతో ఒక చెట్టు నాటి దానిని సంరక్షించండి

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట/ నందలూరు సెప్టెంబర్.21 (తరణం ప్రతినిధి) మనం నివసించే పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యంగా ఉంటారని, అమ్మ పేరు పైన ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని ఎ రక్షించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. శనివారంస్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా నందలూరు హైస్కూల్ నందు మొక్కలు నాటి స్వచ్ఛభారత్ పైన అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద ఒక మొక్క నాటి దానిని సంరక్షించాలని వారు కోరారు. మొక్కలు అధికంగా నాటినప్పుడే వాతావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుందని తెలిపారు. ఇంటి చుట్టూ పరిసరాల పరిశుభ్రత ఉన్నప్పుడే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. 2014 అక్టోబర్ రెండవ తారీఖున గాంధీ జయంతి రోజు స్వచ్ఛభారత్ మిషన్ నరేంద్ర మోడీ ప్రారంభించి దేశంలో కోట్ల కొద్ది వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి దోహదపడ్డారని,దానివల్ల ఎన్నో గ్రామాల్లో డైరియా బాధితుల నుంచి కాపాడుకోవడం జరిగిందన్నారు.మహిళల యొక్క ఆత్మ గౌరవాన్ని కూడా కాపాడడం జరిగిందని ఇలా స్వచ్ఛభారత్ మిషన్ పేరుతో దేశవ్యాప్తంగా అన్ని నగరాలు చెత్తరహిత నగరాలుగా చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు.కాబట్టి మనందరం కూడా బాధ్యతతో మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా పిల్లలకు తెలిపారు. ముందుగా హై స్కూల్ నందు చెట్లు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, బిజెపి నాయకులు ఆదినారాయణ, విఠలాచారి, హిమగిరినాథ్, జనసేన నాయకులు కొట్టే శ్రీహరి,పాఠశాల కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

### రామకృష్ణ ప్రసాద్



రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్.21 (తరణం ప్రతినిధి)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి గమ్మినేని రామకృష్ణ ప్రసాద్ దంపతులు పవిత్ర పుణ్యక్షేత్రమైన నందలూరు సౌమ్యనాథ స్వామిని శనివారం దర్శించుకున్నారు. ముందుగా హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్ దంపతులు సౌమ్యనాథ స్వామి ఆలయానికి చేరుకొని ఆలయంలో ప్రదక్షిణలు చేసి సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి దంపతుల పేరుమీద ఆలయ ప్రధాన అర్చకులు అర్చన చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సౌమ్యనాథ స్వామిని దర్శించుకున్న వారిలో హైకోర్టు న్యాయమూర్తి తో పాటు విశ్రాంత రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి శ్రీ సీతారామమూర్తి దంపతులు, కడప జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, నందలూరు కోర్టు మేజిస్ట్రేట్ భార్గవి, రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్, నందలూరు కోర్టు సూపరిండెండ్ రమేష్, టి టి డి ఇన్స్పెక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు. చివరగా ఆలయానికి హాజరైన న్యాయమూర్తులకు డాక్టర్ శంకర్ సౌమ్యనాథ స్వామి ఆలయ విశి చరిత్ర గురించి విపులంగా వివరించారు.

# బంగారు,వెండి పతకాలను సాధించిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు

సిద్ధవటం సెప్టెంబర్ 21(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థులు టాటా బిల్డింగ్ ఇండియా (టాటా సాఫ్ట్వేర్ టిసిఎస్ సంస్థ) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీలలో పాల్గొని విజయ దుందుభి మ్రోగించారు. దేశ వ్యాప్తంగా విద్యార్థినీ విద్యార్థుల విద్యా నైపుణ్య సామర్థ్యాలను గుర్తించడానికి స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర. ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్షిప్, కమ్యూనిటీ సర్వీస్ లేదా పాలనలో పాల్గొనడం ద్వారా భారతదేశాన్ని స్మార్ట్గా మార్చడానికి యువత ఎలా దోహదపడుతుంది.? అనే అంశం పైన నిర్వహించిన ఈ పోటీ పరీక్షలలో సిద్దవటంలోని శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు నిమ్మకాయల పూజిత, కరణం పాటూరు హేమ వర్షిని, సయ్యద్ ఇందాద్ ఖాద్రీ బంగారు పతకాలను, నల్లా సహస్ర, చాటకుంట మానస ,కాకర్ల చెన్నకేశవ రెడ్డి వెండి పతకాలను సాధించారు. ఈ పోటీలను టాటా సంస్థ ప్రతినిధులు అయేషా, ఫయిామ్, మల్లికార్జున గారు నిర్వహించి పతకాలను సాధించిన వారికి బహుమతులను అందజేశారు, టాటా సంస్థ ప్రతినిధులు పాఠశాల ప్రిన్సిపల్ కొక్కంటి రేవతి దేవి గారికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య పథకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.




# శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ ని కలసిన విజయ భారతి స్కూల్ డాక్టర్ ఎన్ సేతు



మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :శ్రీశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ తిరుమల కు వెళ్ళుతున్న సమయం లో మదనపల్లె లోని శ్రీ దత్త ఆశ్రమానికి విచ్చేసిన సందర్భంగా మదనపల్లి విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్ సేతు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా శనివారం శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆశ్రమము శ్రీ జయలక్ష్మీ మాతృమండలి ఆధ్వర్యంలో అవధూత దత్తపీఠం, చెంబకూరు రోడ్డు దత్తకొండ నందు శ్రీ దత్త ఆశ్రమం లో స్వామి వారిని కలుసుకొని ఆశీర్వాదం అందుకున్నారు. సకాలమున వర్షాలు కురిసి మన ప్రాంతం సస్య శ్యామలం గా పాడి పంటలతో తుల తూగాలని విశేషమైన శ్రీచండి యాగాన్ని నిర్వహిస్తున్నారు. అదే పవిత్ర ముహూర్తాన 2001 మంది పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, సత్ప్రవర్తన కలగాలని, జ్ఞాపకశక్తి అభివృద్ధి చెందాలని శ్రీకృష్ణ పరమాత్మ భోదించిన భగవద్గీత గ్రంథాన్ని స్వయంగా స్వామీజీ అంద జేశారు. అనంతరం స్వామి వారు ఆశీస్సులు అందించి తీర్థ ప్రసాదములు అంద జేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ సేతు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం స్వామి వారు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగు తోందన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి ని సందర్శించి మహా చండి యాగం ద్వారా మన ప్రాంతం సస్య శ్యామలం చేయడానికి పూనుకోవడం పట్ల ధన్య వాదములు తెలిపారు. స్వామి వారి అశీస్సులు ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# పారదర్శక పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## వైసీపీని భూస్థాపితం చేయడమే నా ప్రధాన లక్ష్యం

## టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి

## మేడా విజయ శేఖర్ రెడ్డి.

రాజంపేట. సెప్టెంబర్.21 తరణం (ప్రతినిధి) ప్రజలకు పారదర్శక పాలన అందించాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకెళ్ళితోందని, రాజంపేట నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం రాజంపేట బైపాస్ రోడ్ లో ఉండే తన టిడిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 100 రోజుల కోటమి ప్రభుత్వం ఏం చేసిందో రాబోయే రోజుల్లో ఏం చేయబోతున్నామో ప్రజలకు తెలియజేయాలన్న మంచి సంకల్పంతో ఇది మంచి ప్రభుత్వం అనే అధికారిక కార్యక్రమం చేపట్టి ప్రజల్లోకి వెళుతున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల గురించి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని దుయ్యపట్టారు. వందరోజుల కూటమి ప్రభుత్వం పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఉచిత ఇసుక ఇవ్వడం పోలవరం డ్యాము పునర్నాణం చేపట్టడం, మద్యం లోపాలను సవరించడం, అమరావతి రాజధానిగా పునరుద్దించడం, కుళ్లిపోయిన వ్యవస్థను గాడిలో పెట్టడం లాంటి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు వరద బాధితులను అన్ని విధాల ఆదుకున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే ఒక కూటమి ప్రభుత్వమేనని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిగా మహాలక్ష్మి పథకానికి పింఛన్ల పథకాలకు సంతకాలు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట మేరకు మెగా డీఎస్సీ ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్ తెలిపారని చెప్పారు. పరిశ్రమల కోసం అహర్నిశలు పరితపిస్తున్న వారు ఎవరైనా ఉన్నారంటే ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ లేనని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక నవరత్నాలన్నీ ఒక్క సంతకంతోనే ఇచ్చారా అని ఎద్దేవా చేశారు.అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయడమే తన ప్రధాన లక్ష్యమన్నారు.రాష్ట్రంలో వైసిపి అరాచకాలను భరించలేక రాష్ట్ర ప్రజలు వైసిపిని భూస్థాపితం చేసి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఏం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెటకారంగా మాట్లాడడం శోచనీయమన్నారు. ఇప్పటికే వైసీపీలోని కీలక నేతలు అంతా ఒక్కొక్కరుగా ఆ పార్టీని విడిచి కూటమి ప్రభుత్వానికి పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారన్నారన్నారు.సూపర్ 6 పథకాల గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు.తెదేపా సూపర్ సిక్స్ పథకాల అమలుపై జగన్మోహన్ రెడ్డి మాట్లాడే అర్హత లేదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మెడ విజయ శేఖర్ రెడ్డి అన్నారు.తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మని, జిల్లా నాయకులమని చెప్పుకొని మీ సొంత ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ పరువును బజారుకు ఈడ్చొద్దు అని అన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవంలో జిల్లా పార్టీని మేనేజ్ చేస్తాం,రాజంపేట నియోజకవర్గం అభివృద్ధి చేస్తాం అని చెప్పుకునే కొంతమంది నేతల వల్ల పార్టీ పరువు పోయి కార్యకర్తల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన గుర్తు చేశారు. రాజంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని అన్ని విధాల మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం కార్యకర్తలకు ఎటువంటి సమస్యలు వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని తన సమస్యగా తీసుకొని పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఏ పార్టీకైనా కార్యకర్తలే ముఖ్యమని కార్యకర్తలు లేనిదే ఏ పార్టీకూడా ఉండదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భువన బోయిన లక్ష్మీ నరసయ్య, నాగిరెడ్డిపల్లి సర్పంచి జంబు సూర్యనారాయణ, రాము యాదవ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.




# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

## చదువుతోపాటు క్రీడలో రాణించాలి..

## ఎంపీడీవో శివకుమార్ జడ్పిటిసి పోలయ్య

నెల్లూరు సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )సైదాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 68వ క్రీడా పోటీలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎంపిడివో శివకుమార్,ఎం.ఈ.వోలు దయాకర్, సుప్రియ తదితరులు ప్రారంభించారు. అనంతరం వారు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.సైదాపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో 68వ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీలను ఎంపిడివో శివకుమార్, ఎం.ఈ.వోలు దయాకర్, సుప్రియ, ఉప తహసిల్దార్ అనూరాధ, జడ్పీటీసీ పోలయ్య తదితరులు కలిసి ప్రారంభించారు.పోటీలకు తొమ్మిది ఉన్నత పాఠశాలల క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అతిథులు పరిచయం చేసుకున్నారు. పోటీల్లో భాగంగా కబడ్డీ, ఖో ఖో,వాలీబాల్, యోగా, చెస్ వంటి క్రీడలు నిర్వహించారు.ఉత్సాహంగా పోటీల్లో క్రీడాకారులు పాల్గొని ప్రతిభ కనపరిచారు. ఈ పోటీల్లో విజేతలైన క్రీడాకారులు నియోజవర్గం, ఆ తరువాత జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని ఎంపిడివో శివకుమార్ వివరించారు.



# వంద రోజులు పాలనను విజయవంతం చేయండి

## - తెదేపా మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి




బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 21(తరణం విలేఖరి) : ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలంలోని నాగిశెట్టి పల్లె పంచాయతీలో ఏర్పాటు చేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ఎంపీడీవో వెంగముని రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ జాన్సన్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మరియు సర్పంచ్ అనంతరెడ్డి, మండల నాయకులు యల్లటూరు సాంబశివా రెడ్డి, పూజ శివ యాదవ్, భీమా నాయుడు, లక్ష్మీ నాయుడు, చంద్రబాబు, వెంకటరమణ నాయుడు, శివ, మేకల సుధాకర్, చిలమల నాగయ్య, ప్రభుదాస్ మరియు కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగినది.

# మానసిక వికలాంగులకు బట్టలు పండ్లు బ్రెడ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగినది




ముద్దనూరు సెప్టెంబర్ 21( తరణం విలేఖరి)భూమా మెడికల్ స్టోర్ ఆధ్వర్యంలో భూమా బద్రారెడ్డి శనివారం నాడు కోడిగాళ్ల పల్లె సమీపంలో ఉన్న యేసుకరణాలయంలో మానసిక వికలాంగులకు 100 టీ షర్ట్ లు 100 పాయింట్లు, పండ్లు బ్రెడ్ , బిస్కెట్లు ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. మానసిక వికలాంగ నిర్వాహకులు పాస్టర్ వంట నూనె లేదని తెలియజేయడంతో వంట నూనెను కూడా భూమా బద్రారెడ్డి సమకూర్చారు. ఈ కార్యక్రమంలో యేసు కరుణాలయ పాస్టర్ ఇమ్మనియల్ లక్ష్మీ నరసయ్య మోహన్, నాగయ్యలు పాల్గొన్నారు.

# దాడిశెట్టిపల్లిలో ఉపాధి పనులు పరిశీలన

## ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్



నెల్లూరు సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )మండలంలో ఉపాధి పనులు సక్రమంగా జరుగుతున్నాయని,కూలీలకు పనులు కల్పిస్తున్నామని ఎంపిడివో శివకుమార్ తెలిపారు. సైదాపురం మండలంలోని దాడిశెట్టిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు.పనులు కల్పిస్తున్నారా.. అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో శివకుమార్ మాట్లాడుతూ..చెరువు పనులు జరుగుతున్నాయని.53 మంది హాజరయ్యారని వివరించారు.

# తిరుమల లడ్డు పవిత్రతను కాపాడండి

## ప్రముఖ నాయకులు కె విజయానంద రెడ్డి ,



కడప సెప్టెంబర్ 21 – ( తరణం విలేకరి),తిరుపతి తిరుమల లో కొలువైన కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి అత్యంత పవిత్రమైన నైవేద్యంలో లడ్డు ప్రసాదం యొక్క పవిత్రతను కాపాడేటట్లు చేయాలని ప్రముఖ నాయకులు కె విజయానంద రెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత" వైసిపి"ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ పైన ఆరోపణ చేయడము తెలుగుదేశం పార్టీ గత వైసిపి ప్రభుత్వంపై ఒకరిపై ఒకరు ఆరోపణలు చేయడం వంటివి మానుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు . హిందూ మతానికి సంబంధించిన ప్రసాదాల గురించి ఒకవేళ కల్తీ నూనెతో లడ్డు ప్రసాదాన్ని తయారు చేసినట్లయితే తప్పకుండా సిబిసిఐడి ఎంక్వయిరీ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని , రాబోయే కాలంలో ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని ఆయన తెలిపారు.

# ప్రజల కోసం అహర్నిశల శ్రమించే వ్యక్తి చంద్రన్న

### - టిడిపి యువ నాయకులు వినోద్ రెడ్డి



ఒంటిమిట్ట సెప్టెంబరు 21 తరణం విలేఖరి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి శ్రమించే వ్యక్తి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ యువ నేత వినోద్ రెడ్డి అన్నారు. ఒంటిమిట్ట మండల పరిధిలోని సాలాబాద్ పంచాయతీలో శనివారం ఇది మంచి ప్రభుత్వం గ్రామ సభ, స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో రెడ్డయ్య, హాజరయ్యారు. యువ నాయకులు వినోద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడేది చంద్రన్న పాలన అని అన్నారు. రాష్ట్రం అభివృద్ధికి అహర్నిశల కృషి చేస్తూ కష్టపడుతున్న చంద్రన్న ప్రభుత్వానికి ప్రజలే అండదండలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు ప్రతాప్ రెడ్డి శివ రెడ్డి నాగేంద్ర మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమం

### ప్రజా దర్బార్ లో భాగంగా
### ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరణ.
### ఎన్డిఏ వంద రోజుల పాలన పై ఇంటింటికి
### పోస్టర్లు, పాంప్లెట్స్.
### ఎమ్మెల్యే షాజహాన్ బాషా.



మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణం నందు ఇది మంచి ప్రభుత్వం కార్య క్రమం ద్వారా ఎన్డిఏ ప్రభుత్వం వంద రోజుల పాలన పై ఇంటింటికి పోస్టర్లు, పాంప్లెట్స్ ద్వారా అమలు చేసిన మంచి కార్యక్రామాలను తెలియ జేయడం జరుగుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. శనివారం స్థానిక చెంబకూరు రోడ్డు నందు గల మాలిక్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన ప్రజా దర్బార్ లో కార్యక్రమం లో భాగంగా ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. వాటిని త్వరిత గతిన పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రాష్ట్రం లో ఎన్డిఏ కూటమి అధికారం లోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకొన్న సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు అతికించి, ఈ వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను పాంప్లెట్ ద్వారా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజలకు అందించారు. మదనపల్లి పట్టణం మాలిక్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో ప్రజా ధర్బార్ కు ప్రజల నుండి అనుహ్య స్పందన లభించింది. ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వారి సమస్యలను ఎమ్మెల్యే, అధికారులు దృష్టికి తీసుకు రాగ అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు తమ దృష్టి కి తీసుకువచ్చిన సమస్యలు పరిష్కారం చేయడం తమ బాధ్యత అని చెప్పారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల కు రోడ్డు పని ని వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకోవడం తమ బాధ్యత అన్నారు. పట్టణం మరియు మండలాల్లో శాంతి భద్రతలకు విగాతం కలగకుండా, దొంగ తనాల నియంత్రణ కు గట్టి చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం, మీ మంచి కోరే ప్రభుత్వ మన్నారు. అందరు బాధ్యత గా పని చేస్తామని పేర్కొన్నారు. ప్రజలు సంతోషం గా ఉండేలా పాలన చేయడం ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అసాంఘిక కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతుంటే వాటిపై గట్టి చర్యలు ఉంటాయిని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ ప్రమీల , తహసీల్దార్ ఖాజాబీ, ఎంపిడిఓ భాను ప్రసాద్, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాట కోండ గుర్రప్ప నాయుడు, నాదెళ్ల విద్యా సాగర్, యర్రబల్లి వెంకట రమణ రెడ్డి, బొమ్మిశెట్టి పురుషోత్తం, డాన్స్ రెడ్డెన్న, షం షీర్, నవీన్ చౌదరి, ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, పుర ప్రజలు పాల్గొన్నారు.

# స్టేట్ లెవెల్ క్రీడలకు బీరం విద్యార్థులు ఎంపిక



లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్, 21 తరణం విలేఖరి క్రీడలు సాధారణం కాని ప్రతిభ అసాధారణంఅని నిరూపించిన బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు.ఎస్. జి.ఎఫ్. ఐ ఆధ్వర్యంలోనేడుమైదుకూరులో నిర్వహించిన జిల్లా స్థాయి త్రో బాల్ అండర్ -19 క్రీడల విభాగంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యార్థులైన ఎ.దినకర్ (ఇంటర్ ఫస్ట్ ఇయర్) సి.గంగిరెడ్డి (ఇంటర్ ఫస్టియర్) కె.శ్రీకాంత్ (పదవ తరగతి ) మరియు వాలీబాల్ అండర్- 19 విభాగంలో ఆర్. జె. మధు హాసిని (పదవ తరగతి), బి. ప్రమోద్ (ఇంటర్ ఫస్టియర్) విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని స్టేట్ లెవెల్ క్రీడలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ విజయాని కన్నా దానికోసం చేసే ప్రయత్నం గొప్పదిఅని బీరం విద్యార్థులు నిరూపించారని, బీరం విద్యార్థులు స్టేట్ లెవెల్ లో కూడా గెలిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆయన తన హర్షాన్ని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపల్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ హేమ్ చందర్, పి. ఇ. టి లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాల లో యన్.సి.సి క్యాడెట్స్ సెలెక్షన్స్

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్.




మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు మదనపల్లి మిట్స్ నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (యన్.సి.సి) క్యాడెట్స్ సెలెక్షన్స్ కళాశాల ప్రాంగణం లో బి.టెక్ మొదటి సంవత్సర విద్యార్థుల కు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ ఎంపికలను శనివారం కళాశాల నందు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఇందులో చిత్తూరు నుంచి 35 ఆంధ్ర బెటాలిన్ నుంచి సుభేదర్ మేజర్ రాకేష్ లాల్, పర్మనెంట్ ఇంస్ట్రక్టర్స్ సతీష్ ఆధ్వర్యం లో ఈ ఎంపికలు జరిగాయి. ఇందులో సుమారు వంద మందికి పైగా విద్యార్థులు హాజరు కాగా, వారికి దేహదారుఢ్య పరీక్షలు మరియు పరుగు పంద్యాలు నిర్వహించారు. అనంతరం 47 మంది ని ఎంపిక చేయగా అందులో 20 మంది బాలికలు, 27 మంది బాలురు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. ప్రతిభ కనపరిచిన క్యాడెట్స్ ను కళాశాల కరెస్పాండెట్ డాక్టర్ యన్. విజయభాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, యన్.సి.సి లెఫ్ట్ నెంట్ డాక్టర్ యన్.నవీన్ కుమార్ లు అభినందనలు తెలియజేశారు.

# ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు

### రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శంగా
### అభివృద్ధి చేస్తా
### రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన
### మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య సెప్టెంబర్ 21 (తరణం బ్యూరో) అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సంబేపల్లి మండలంలోని సంబేపల్లి నుంచి బొగ్గులవారిపల్లె, మరియు బొగ్గులవారిపల్లి నుంచి అంబేద్కర్ నగర్ వరకు కోటి రూపాయలతో మంజూరైన సిమెంటు రోడ్డు పనులను రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గం లోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ కాలువలు తదితర మౌలిక వసతులు ఏర్పాటుచేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో పర్యటించి మంచి నీటి సమస్య పరిష్కరించడం జరుగుతోందన్నారు. నియోజకవర్గంలోని ప్రజల కోరిక మేరకు గ్రామాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో రాయచోటి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా బొగ్గులవారిపల్లి గ్రామస్తులు మంత్రివర్యులకు పూలమాలతో ఘన స్వాగతం పలికారు.

# దళితుల భూములను కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి

### సి పి ఐ. ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు విశ్వనాథ్



అన్నమయ్య సెప్టెంబర్ 21 (తరణం బ్యూరో)దళితుల భూములను కబ్జా చేసిన కె..కాజా ఫీర్ షామీర్ భాషా సుధాకర్ రెడ్డి. ల పై చర్యలు తీసుకోవాలని. సి పి ఐ. ఎం ఎల్ లిబరేషన్ అన్నమయ్య జిల్లా నాయకులు మావులూరి విశ్వనాథ్ అన్నారు శనివారం కలకడ మండలం ఎర్రకోటపల్లె గ్రామం గువ్వలవాండ్ల పల్లె కు చెందిన. దళితులైనా గుండి పోగులు గంగులయ్య రామానాదం నరసింహలు. తులసమ్మ లకః ఉన్నటువంటి సర్వే నెంబర్ 1221/4. లొ మూడు ఎకరాల నలబై మూడు సెంట్లు ఉందన్నారు ఐతే ఆ భూమి ఆనుకోని ఉన్నా ప్రభుత్వ భూమి. 1970. నుండి వారి అనుభవం లో ఉన్న భూమి ని పై వారు కబ్జా చేసేశారు అన్నారు ఈ విషయం పై దళితులు. వారి ని ప్రశ్నించారు దీన్ని జీర్ణం చు కోలేకా దళితుల ను ఆ భూమి లోకి వస్థే. ఛంపంతాం అంటూ అనేక సార్లు బెదిరించారు. అని దళితుల వాపోయారు అన్నారు వారి పేర్లతో ఉన్న భూమ లోనికి కూడా రానీయకుండా చేశారన్నారు దిక్కు తోసని స్థితిలో ఆ దళితులు ఆ భూమి లొకి పోవడానికి భయపడుతున్నారన్నారు దీని అంతటికీ కారుకులైనా కసిరెడ్డి. వెంకటరమణా రెడ్డి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు అలాగే. దళితుల భూములను కబ్జా చేసి. కులం పేరుతో. దూషించిన. కాజాఫీర్. సుధాకర్ రెడ్డి. వారి అను చరులపైన.ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు లేని పక్షంలో. సి పి ఐ. ఎం ఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి రమణ బాదితులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది నిర్లక్ష్యం

### చర్యలుతీసుకోవాలనుకున్న ప్రజలు.
### చిత్రీకరిస్తున్న మీడియా వారి ఫోన్లు
### లాక్కునే ప్రయత్నం.




కమలాపురం, సెప్టెంబర్ 21(తరణం విలేకరి) కమలాపురం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సరైన రీతిలో వైద్యం అందించకుండా రోగులపై దురుసు గా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై తక్షణం ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. శనివారం ఉదయం వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులకు గంటల తరబడి నిరీక్షణ తప్పలేదు విసుకు చెందిన రోగులు సదరు సిబ్బందిని ప్రశ్నించగా మీకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని దురుసుగా ప్రవర్తించారని వాపోయారు .ఇదే విషయం విలేకరులకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని విషయంపై ఆరా తీయగా విలేకరులకు సైతం నిర్లక్ష్యపు సమాధానమే ఎదురయ్యింది. కొందరు విలేకరులు ఇదే విషయాన్ని చిత్రీకరిస్తున్న గా ఏకంగా వారి ఫోన్లను లాక్కునే ప్రయత్నం చేయడం పై విలేకరులు విష్మయాన్ని వ్యక్తం చేశారు. ఇదే విషయం సూపర్నెంట్ దృష్టికి.. విలేకరులు తేవడంతో విషయంపై ఆరా తీస్తామని తెలిపారు.

22.09_Thur-Tharanam 1-8.qxd 9/21/2024 7:07 PM Page 5



# వాటర్ ట్యాంక్ నిర్మాణాల స్థలాన్ని పరిశీలించిన డిడిఎం పద్మావతి




ఖానాపూర్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలో అమృత్ టు స్కీం కింద మంజూరు అయిన వాటర్ ట్యాంక్ ల నిర్మాణానికి సంబంధిత ప్రత్యేక అధికారిని డిడిఎం పద్మావతి (వరంగల్) వాటర్ ట్యాంక్లు నిర్మించబోయే స్థలంను పరిశీలించారు మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యంస్థలాలను చూయించారు ఈ కార్యక్రమంలో డీ యం వో శ్రీనివాస్ మార్కెట్ కమిటీ సెక్రటరీ అజాం అలీ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుని కలసినబదిలీ ఎస్సైలు



ఖానాపూర్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )ఇటీవల బదిలీపై వచ్చిన ఖానాపూర్ ఎస్సై రాహుల్, దాస్తురాబాద్ ఎస్సై శంకర్, పెంబి ఎస్సై సాయికుమార్ లు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాద పూర్వకంగా ఉట్నూర్ లోకలిశారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.నీయమ నిబంధనలతో విధులు నిర్వహించాలని సూచించారు. శాంతియుతంగా ప్రజల్లో మేలుగుతూ ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని పేర్కొన్నారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అందరి మనన్నలు పొందేలా కృషి చేయాలనీ అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా మార్గ దర్శనం చేస్తూ ముందుకు వెళ్ళాలని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు

# గణేష్ నిమజ్జనంలో జిల్లా పోలీసుల పాత్ర అమోగం

### ఎస్పీ ని సన్మానించిన ఉత్సవ కమిటీ



నిర్మల్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )నిర్మల్ పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ వినాయకుణ్ణి ప్రతిష్టించిన నాటి నుండి 11 రోజుల వరకు కంటిమీద కునుకు లేకుండా శ్రమించి సంఘటనలు జరుగకుండా 11 వ రోజు నిమజ్జన శోభా యాత్రను పూర్తి చేసినందుకు పట్టణ ఉత్సవ కమిటీ సభ్యులు నాయుడు వాడ గణేష్ మండలి శనివారం జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిలని సన్మానించారు

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తాం

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ (ఇంద్రవెల్లి )సెప్టెంబర్ 21(తరణం బ్యూరో ) ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఇంద్రవెల్లి మండలంలోని ఈశ్వర్ నగర్ గ్రామంలో టీటీడి 10 లక్షల నిధులతో బాలాజీ మందిర ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని పేర్కొన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అహర్నిశలు పాటు పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్యాలయనికీ స్థలం పరిశీలన




ఖానాపూర్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలో లేబర్ కార్యాలయం నిర్మాణంకు స్థలమును పరిశీలించిన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం కమిషనర్ మనోహర్ లేబర్ అధికారులు పార్శిలించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ పరిసర ప్రాంత ప్రజల కు అందుబాటులో మున్సిపాలిటీ పాలకవర్గం తరపున నూతన లేబర్ కార్యాలయం నిర్మించబోతున్నామనిశనివారం మున్సిపాలిటీ ఉద్యానవనం పార్కు వద్ద స్థలంను పరిశీలించామనిఅన్నారు ప్రజలు నిర్మల్ జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయంకు వెళ్లి దరఖాస్తు చేసుకునే పరిస్థితులనుండి విముక్తి కలిగెందుకు ప్రజలకు అందుబాటులోఎటువంటి ఇబ్బంది లేకుండా పట్టణంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు ప్రజలే నేరుగా వెళ్లి లేబర్ కార్డుకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు రోజు వారి కూలీలకు లేబర్ కార్డులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వారిని దృష్టిలో ఉంచుకుని లేబర్ కార్యాలయం ఏర్పాటుచేస్తున్న మన్నారు కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నాయకులు షబ్బీర్ పాషా తదితరులు పాల్గొన్నారుబి

# ఆలూరులో గణేష్ నిమజ్జనం

### ప్రత్యేక పూజలు జరిపి ప్రారంభించిన ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల



ఖానాపూర్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామం లో శనివారం పత్యేక పూజలు జరిపి గణేష్ నిమజ్జనంహారతి ఇచ్చి ప్రారంభించిన జిల్లా ఎస్పీ డా.జి.జనకి షర్మిలసారంగాపూర్ మండలం అలూర్ గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ఆహ్వానం మేరకు జిల్లా ఎస్పీ శోభ యాత్రను ప్రారంబించారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలను భక్తులకు వితరణ చేశారు జిల్లా ఎస్పీ గణపతి పూజ లో పాల్గొనటం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ తో పాటు నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ, సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్ ఆలూర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని వినతి

### అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంబీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమం సంఘం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు భేరి రాంచందరాయాదవ్ మాట్లాడుతూ..కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తానని రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పడమే కాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టు తెలిపారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ఇవ్వాలని కోరారు. విద్యా వైద్యం ఉపాధి రోటీ, కపుడా, మఖాన్ సిద్ధాంతం ప్రకారం బీసీలకు ఎస్సీ ఎస్టీ పేదలందరికీ బడ్జెట్ లో నిధులు కేటాయించి, సామాజిక న్యాయం జరిగే విధంగా ఖర్చు చేయాలని కోరా రు. స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ తప్పకుండా ఇవ్వాలని బడ్జెట్లో 50 శాతం బీసీలకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, మియాపూర్ అధ్యక్షులు నర్సింగుది రాజ్, కార్యదర్శి నరసింహయాదవ్, శేరిలింగంపల్లి మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, యువజన సంఘం అధ్యక్షులు కె.నరసింహయాదవ్, నెహ్రూ నగర్, ఈశ్వర్ గౌడ్, హరికృష్ణచారి, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# సెప్టెంబర్ 24 జరిగే బిఆర్ఎస్ భవనంలో సభను విజయవంతం చేయాలనికోరిన..మాజి కార్పొరేటర్

### కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశము శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. సెప్టెంబర్ 24, 2024 మంగళవారం న బిఆర్ఎస్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుతో శేరిలింగంపల్లి ముఖ్య నాయకుల సమావేశం ఉన్నందున అందుకు సన్నాహకంగా శనివారం ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవరం రంగారావు, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, చెన్నం రాజు, బాబు మియా, విజయ లక్ష్మి, జమీర్, రాగం జంగయ్య యాదవ్, అంజమ్మ, గొరైంక సతీష్ ముదిరాజ్, శంకరి రాజు ముదిరాజ్, తిరుమల్లేష్, అనిల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలో గల బికె ఎనక్లేవ్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సి,సి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి పర్యటించి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ..బికె ఎనక్లేవ్ కాలని లో నూతనంగా నిర్మిస్తున్న, సి సి రోడ్డు నిర్మాణ పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. బికె ఎనక్లేవ్ కాలనీ ఆవృదికి కృషి చేస్తామని, కాలనీలో మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని సీసీ రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తుల కృషి చేస్తానని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను పూర్తి చేసి ప్రజలకు విడతల వారిగా అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బికె ఎనక్లేవ్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాలనీ వాసులు, రాజేందర్ రెడ్డి, రమేష్, ఏంసి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



22.09_Thur-Tharanam 1-8.qxd 9/21/2024 7:07 PM Page 6



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎన్ డి విజయ జ్యోతి,




కడప సెప్టెంబర్ 21 ( తరణం విలేఖరి),రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన వందరోజుల పాలన జన రంజకమని చెప్పుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఎన్ డి విజయ జ్యోతి అన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో వృద్ధాప్య పింఛన్ తప్ప ఏది కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రతినెల 1500 రూపాయలను అందించడం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి ఏటా 20వేల రూపాయలు, నిరుద్యోగ భృతి కింద ప్రతినెల 3000 రూపాయలు , సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఎప్పుడు అమలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. అమరావతి విజయవాడ వరదల కారణంగా మునిగిపోయిన బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారని మండిపడ్డారు. కాబట్టి తిరుమల తిరుపతి లడ్డు అంశాన్ని తెరపైకి తెచ్చి రాజకీయం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటరమణ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుశీల్ కుమార్, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ , రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు ఎం శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురజాడ జయంతి

## సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీయులు
## ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి



మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం ఘనంగా గురజాడ జయంతి వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి మాట్లాడుతూ అభ్యుదయ భావజాలంతో సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహనీయులలో గురజాడ అగ్రస్థానంలో ఉంటారని పేర్కొన్నారు. గురజాడ 162 వ జయంతి సందర్భంగా తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు మరియు తెలుగు భాష అధ్యాపకులు డాక్టర్ తాళంబేడు సాయి శంకర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ జననో దరణకై, మూఢ విశ్వాసాల నిర్మూలనకై మరియు తెలుగును వాడుక భాషగా చేయడం కొరకు గురజాడ వెంకట అప్పారావు చేసిన కృషి అసమాన్యమన్నారు. అలాగే గురజాడ రచించిన దేశభక్తి, పూర్ణమ్మ, కన్యక, ఆణిముత్యాలు మొదలైన గేయాలను రాగయుక్తంగా ఆలపించారు. సాహిత్యం ద్వారా చైతన్యం తెచ్చేందుకు గురజాడ విస్తృతంగా కృషి చేశారన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గురజాడ సాహిత్యం ఆయన సేవలను కీర్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోదనేతర సిబ్బంది మరియు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# వంద రోజులుగా వైఎస్ జగన్ పై బురద జల్లడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన

## ప్రజలు ఎన్నికల హామీలు అడుగుతారన్న భయంతోనే చంద్రబాబు డైవర్ట్ పాలిటిక్స్
## ప్రజలను మభ్య పెట్టేందుకే తిరుమల లడ్డు పేరుతో వైసిపిపై విష ప్రచారం
## వైఎస్ జగన్ పై విష ప్రచారం చేయడమే పనిగా పెట్టుకున్న కూటమి ప్రభుత్వం
## ప్రజలను తప్పుదో పట్టించడంలో దేశంలో చంద్రబాబుకు మించిన వారు లేరు
## మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి




అన్నమయ్య సెప్టంబర్ 21(తరణం బ్యూరో)కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గడిచిన వంద రోజులుగా వైసిపిపై విష ప్రచారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోందని,తాజాగా తిరుమల లడ్డు పేరుతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విష ప్రచారం చేయడం రాష్ట్ర ప్రజలను విస్మయానికి గురిచేస్తోందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం అయన రాయచోటి పట్టణంలోని వైసిపి అన్నమయ్య జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి 100 రోజులుగా చేసింది ఏమీ లేకపోవడంతో ప్రజలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అడుగుతారన్న భయంతోనే తిరుమల లడ్డు పేరుతో ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్ట్ పాలిటిక్స్ చేపడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై విష ప్రచారానికి తెరలేపారని ఆయన విమర్శించారు.ప్రజలను తప్పుదోవ పట్టించడంలో దేశంలో చంద్రబాబుకు మించిన వారు లేరని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి 100 రోజులుగా 100 రకాలుగా వైసీపీపై బురద చల్లడమే పనిగా పెట్టుకుందని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు.ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రజల్లోకి వెళ్తున్న టిడిపి మంత్రులను,ఎమ్మెల్యేలను,నాయకులను ఎన్నికల హామీలపై ప్రజలు నిలదీస్తారన్న భయంతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు,చేపనూనె కలిపారంటూ విష ప్రచారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని విమర్శించారు.కృష్ణా నదికి,బుడమేరుకు వరదలు వచ్చి గండ్లు పడి విజయవాడకు వరదలు రావడంతో పాటు బోట్లు వరదనీటి కొట్టుకొని వచ్చి గేటుకు తగులుకుంటే అది కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేయించారని ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు తన స్థాయిని మర్చిపోయి దిగజారి తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారంటూ జగన్మోహన్ రెడ్డి పై గడిచిన 99 రోజులు బురద చల్లడం కంటే మరింత ఎక్కువగా బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే తిరుమల లడ్డు పేరుతో విష ప్రచారానికి శ్రీకారం చుట్టారని ఆరోపించారు.గడచిన ఐదేళ్లలో వైసీపీ పాలనలో ఇలాంటి సమస్యలు ఎక్కడ కనిపించలేదని నిజంగా లడ్డు ప్రసాదంలో అపవిత్రం కలిగి ఉంటే ఆరోజు చంద్రబాబు ఎందుకు మాట్లాడలేదో చెప్పాలన్నారు.తిరుమల లడ్డుపై ల్యాబ్ రిపోర్ట్ లు అన్నీ కూడా ఈ ఏడాది జూలై మాసంలో నమూనాలు తీసుకొని పరీక్షించిన అనంతరం రిపోర్టులు ఇచ్చిన సమయంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉందో ఒకసారి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు.తిరుమల లడ్డు ప్రసాదంపై విష ప్రచారం కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమే మొదలు పెట్టారని,అంతర్జాతీయ స్థాయిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉన్న ఇమేజ్ ను తగ్గించాలన్న కుట్రతోనే హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా తిరుమల లడ్డుపై విష ప్రచారం మొదలు పెట్టారని ఆరోపించారు.కూటమి ప్రభుత్వంలో వచ్చిన రిపోర్టులను పట్టుకొని గడిచిన ఐదేళ్లలో పరిపాలించిన వైసీపీ ప్రభుత్వం లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు.లడ్డు ప్రసాదానికి అవసరమైన నెయ్యిని సరఫరా చేసే కాంట్రాక్టర్లు ఉంటారని,అందులో హెరిటేజ్ వాళ్ళు కూడా ఉన్నారనే విషయాన్ని చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలన్నారు.ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి లడ్డు ప్రసాదానికి ఏమైనా నెయ్యి ఇచ్చాడా అని ఆయన ప్రశ్నించారు.కేవలం ఎన్నికల హామీలను ప్రజలు అడక్కుండా తప్పుదోవ పట్టించే కుట్రతోనే తిరుమల లడ్డు పేరుతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా చంద్రబాబు మాట్లాడడం సరికాదన్నారు.కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిపై భక్తులకు ఉన్న నమ్మకాన్ని కోల్పోయే విధంగా,అక్కడ ఉన్న అధికార యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా కూటమి ప్రభుత్వం కుట్రలకు తెర లేపడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి శిబ్యాల విజయభాస్కర్,వైసీపీ నేతలు సుగవాసి శ్యాంకుమార్,కలీం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రత మనందరి బాధ్యత

## జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవా సమితి,



సెప్టెంబర్ 21 (తరణం విలేఖరి),నెహ్రు యువ కేంద్ర మరియు జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక దేవుని కడప సమీపంలో ఉన్న వాటర్ గండి పల్లె ప్రాంగణాల్లో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్స్ తో కలిసి స్వచ్ఛత కార్యక్రమం మరియు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మనోహర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా భావించి ముందుకు వెళ్లాలని మరియు ఈ యొక్క స్వచ్ఛత హై సేవ అనే ఒక కార్యక్రమం ప్రభుత్వం చేపట్టి అది ప్రతి ఒక్కరికి కర్తవ్యం గా భావించే దిశగా ముందుకు తీసుకెళుతున్నందుకు ఎంతో గర్వంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, పర్యావరణాన్ని కాపాడుతూ ప్రచంచం లో భారత దేశాన్ని స్వచ్ఛ మైన దానిని గా చేసుకోవడానికి ప్రతిజ్ఞ చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ మస్తాన్ బి, కళాశాల సిబ్బంది శ్వేత, సంస్థ సభ్యులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్ శ్రీకాంత్, గణేష్, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

# పరిశ్రమ వల్ల రైతాంగానికి ఇబ్బందులు కల్గొద్దుఅధికారులతా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ సెప్టెంబర్ 21(తరణం బ్యూరో )నిర్మల్ జిల్లా లో ఏర్పాటు కానున్న ఇథనాల్ పరిశ్రమ వలన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ఇథనాల్ పరిశ్రమపై అధికారులు, పరిశ్రమ ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇథనాల్ పరిశ్రమ వలన రైతులకు, పర్యావరణానికి సమస్యలు తలెత్తకుండా శాస్త్రీయంగా అధ్యయనం చేయాలని ఆదేశించారు. కాలుష్య నియంత్రణ మండలితో సహా సంబంధిత శాఖల నియమాలను పరిశ్రమ యాజమాన్యం కచ్చితంగా పాటించాలన్నారు. పరిశ్రమ వలన రైతులు, ప్రజలకు ఎటువంటి నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశ్రమ నిర్వహణను వివరించారు. పరిశ్రమ స్థాపనకు అయ్యే మొత్తం ఖర్చులో 25 శాతం సున్నా శాతం ఉద్గారాలకు సంబంధించిన అధునాతన సాంకేతికతపై ఖర్చు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. ఇథనాల్ పరిశ్రమపై రైతులు, ప్రజలు ఎటువంటి ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. త్వరలోనే గ్రామస్తులు, రైతులతో మరోసారి సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, భూగర్భ జలశాఖ అధికారి శ్రీనివాస బాబు, డీఎంహెచ్వో రాజేందర్, ఆర్ %d%బి ఈఈ అశోక్, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహ రెడ్డి, తహసిల్దార్ స్వాతి, ఎంపీడీవో అరుణారాణి, అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కడప వన్ టౌన్ నూతన సిఐని కలిసిన కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి



కడప, చిన్న చౌక్, సెప్టెంబరు -21-(తరణం విలేఖరి)- కడప ఒకటవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించినటువంటి రామకృష్ణను కాంగ్రెస్ యువనేత మధు రెడ్డి మర్యాదపూర్వకముగా కలిసి, శాలువాకప్పి, పూల మొక్కలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మధురెడ్డి మాట్లాడుతూ కడపపట్టణంలో లోపించి నటువంటి శాంతి భద్రతలను పరిరక్షించాలని, అలాగే గంజాయి మత్తుకు బానిసలై జీవితాలను నాశనం చేసుకున్నటువంటి యువతను సరైన దారిలో పెట్టాలని సి ఐ రామకృష్ణను కోరారు. సిఐ రామక్రిష్ణ స్పందించి వాటిని అరికట్టడానికి కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిసి నాయకులు శ్రీనివాసులు ,కులాయప్ప,క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# కండ్లకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తు అంధకారమే

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



కడప సెప్టెంబర్ 21 (తరణం క్రైమ్ రిపోర్టర్)విజయనగరం జిల్లా పోలీసుశాఖ సంధ్య కంటి ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - అవసరమైన వైద్యాన్ని సకాలంలో అందించడంలో కండ్లను నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తు అంధకారమేనన్నారు. పోలీసు ఉద్యోగులు విధి నిర్వహణలోపడి సకాంలో వైద్యం తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తారని, వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నేడు విశాఖపట్నంకు చెందిన సంధ్య కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో పోలీసు ఉ ద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు.

# వెలుగు సంస్థ లో వరల్డ్ అల్జీమర్స్ డే






మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం, కోళ్ళబైలు పంచాయతీ అమ్మ చెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ లో వరల్డ్ అల్జీమర్స్ డే జరుపుకున్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చంద్ర శేఖర్, డాక్టర్ ఉష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరికి వెలుగు సెక్రటరీ ఎం. ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ భాగ్యలక్ష్మి , ప్రిన్సిపాల్ లీనాకుమారి , సోషల్ వర్కర్ ఎం.గీత, వార్డెన్ స్వీటీ , వృద్ధులు సాదరంగా ఆహ్వానించారు. డాక్టర్ చంద్ర శేఖర్ మరియు డాక్టర్ ఉష కుమారుడు టి. యోగిత్ జన్మదినం సందర్బంగా వెలుగు సంస్థ లోని చిన్నారులకు మరియు వృద్దులకు అన్నదాన కార్యక్రమం తో పాటు కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. డాక్టర్. ఉష మాట్లాడుతూ వృద్ధాప్యంలో వచ్చే మార్పుల గురించి, వాటిని ఎదుర్కొన డానికి అవగాహన కల్పించారు. మతిమరుపును వ్యాధిగా కాకుండా శరీరంలో జరిగే చిన్న మార్పుని తెలుసుకొని చికిత్స తీసుకోవాలని సూచించారు. డాక్టర్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ మెదడులో జరిగే చిన్న మార్పు వల్ల వచ్చే మతి మరుపును చక్కటి సంగీతం, ఉల్లాసంగా, ఉండే వాతావరణం లో విలువైన సమయాన్ని గడపాలన్నారు. అనంతరం వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధులను శాలువాతో సత్కరించి మొమెంటోను అందజేశారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ లీనా కుమారి, వృద్దులు పాల్గొన్నారు

# సెప్టెంబరు 27 న "ఏచూరి" "సంస్మరణసభ"ను జయప్రదం చేయండి

### -సి.పి.ఎం. నాయకులచే పోస్టర్ల ఆవిష్కరణ.

కడప, చిన్న చౌక్, సెప్టెంబరు–21–(తరణం విలేఖరి)–భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడప స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఈనెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సి.పి.ఎం. అఖిల భారత ప్రధాన కార్యదర్శి "సీతారాం ఏచూరి సంస్మరణ సభ"కు జిల్లాలోని ప్రముఖులందరూ వచ్చి జయప్రదం చేయవలసిందిగా కడప నగరంలోని నక్కాస్ సి.పి.ఎం. శాఖ సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన "విలేఖరుల సమావేశంలో" లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, బి దస్తగిరి రెడ్డిలు హాజరై మాట్లాడుతూ…కడప జిల్లాలో కామ్రేడ్ సీతారాం ఏచూరితో పరిచయం ఉన్న జె.ఎన్.యు. విద్యార్థులు పలురంగాల్లో స్థిరపడి ఉన్నవారు, జిల్లాలో పార్లమెంటుకు ఎం.పీ.లుగా గెలిచి ఏచూరితో పరిచయం ఉన్నవారు, ఏచూరి గురించి తెలిసిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వామపక్షాల నాయకులు ఉన్నారని వారందరూ ఈ సంస్మరణ సభకు హాజరవుతారన్నారు. ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సి.పి.ఎం. కేంద్ర కమిటీ సభ్యులు, కామ్రేడ్ ఎం.ఎ . గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. ఏచూరి సి.పి.ఎం. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడం మాత్రమే కాదు, భారత రాజ్యాంగం పీఠికలోని అంశాలకు రక్షకుడిగా తన జీవితాన్ని ధారపోశారన్నారు. సామ్యవాద దృష్టితో పాలన జరగాలని అభిలసించారన్నారు. భారత ప్రజాస్వామ్యంలో ఇప్పుడు ఆయన లేని లోటు పెద్ద శూన్యం అని,విలువలు కోసం నిబద్దతతో ఆయన సాగించిన నడక ఎందరికో దారి చూపించిందన్నారు. దేశ భవితకోసం ఆయన వెల్లడించిన ఆలోచనలని వ్యతిరేకించడానికి ప్రత్యర్థి పార్టీలు కూడా సాహసించ లేదన్నారు. చివరకు ఆయన శరీరాన్ని కూడా వైద్య విద్య కోసం ఢిల్లీ ఎయిమ్స్ కు అప్పగించారని కొనియాడారు. జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం చాన్సర్ పదవికి రాజీనామా చేయాలని ఇందిరా గాంధీనే నిలదీసిన విద్యార్థి నాయకుడు ఏచూరన్నారు. జె ఎన్ యు ఎన్నికల్లో ఇందిర పెద్దకోడలు మేనకా గాంధీనే ఓడించి హ్యాండ్రిక్ విజయం సాధించిన విద్యార్థి సీతారాం ఏచూరి అన్నారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్ని



మూసేస్తే ఆయన నాయకత్వంలో 40 రోజులు విశ్వవిద్యాలయాన్ని నడపగలిగి విజయం సాధించారని, అందుకే ఆయన విద్యార్థి ఉద్యమాలకు స్ఫూర్తిగా నిలబడ్డారన్నారు. అక్కడ నుంచి జాతీయ రాజకీయాల్లో నిటారుగా ప్రాపంచిక వామపక్ష మహావృక్షంగా నిటారుగా ఎదిగారని కొనియాడారు. దేశంలోని ఎందరో పేదల జీవితాలకు "ఉపాధి హామీ పథకం" రూపంలో గిన్నెలో అన్నం అయ్యారన్నారు. ఆయన ఆలోచనలు ఎన్నో చట్టాలుగా రూపొందాయన్నారు. సీతారాం ఏచూరి జీవిత కాలం ప్రత్యర్థి బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటులో "దారి దీపం"తో పోల్చి కొనియాడారని, ఆయన గురించి ఒక అర పూట కడప జిల్లాలోని ప్రముఖులంతా వచ్చి కూర్చుని ఆయన ఆశయాల సాధనకు మాట్లాడుకోవడానికి ఈ సమస్మరణ సభ ఒక వేదికగా అందరూ రావాలని సంస్మరణ సభ జయప్రద చేయాలని కోరారు. ఈ సమావేశంలో సి.పి.ఎం. నాయకులు జమీల, ఖాజాబీ, లతీఫా భాను, శంషాద్, ముష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మిద్దాం




కమలాపురం, సెప్టెంబర్ 21(తరణం విలేకరి)స్థానిక సి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎం డిగ్రీ మరియు పీజీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎస్. అశోక్ కుమార్, సి.అయ్యావారు నిర్వహణలో "ప్లాస్టిక్ రహిత సమాజం" అనే నినాదంతో కమలాపురం నగరంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల చేత దర్గా వద్ద మానవహారం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వలన కలిగే కష్టనష్టాలను గురించి వివరించడం జరిగింది. అశోక్ కుమార్ మాట్లాడుతూ అధిక మొత్తంలో ప్లాస్టిక్ వాడడం వలన మనుషులకు శారీరకమైనటువంటి రుగ్మతలు ఎన్నో వస్తున్నాయని, అదేవిధంగా మనం వాడే ప్లాస్టిక్ వలన ముఖ్యంగా మానవ నిర్లక్ష్యం చేత మూగజీవాలు ప్లాస్టిక్ బారినపడి వివిధ రకాల రోగాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నాయని, వాటి పరిరక్షణకై ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. యూనిట్ – 2 ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సి. అయ్యావారు మాట్లాడుతూ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో మనం నిర్మూలించలేకపోయినప్పటికీ కనీసం ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుంటే పర్యావరణ పరిరక్షణ జరిగి వచ్చే తరాల వారికి స్వచ్ఛమైన ప్రకృతిని మనం అందించిన వారమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొనడం జరిగింది.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



రాజంపేట. సెప్టెంబర్. 21 (తరణం ప్రతినిధి) పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ.ఓ.పి.ఆర్.డి హరిప్రసాద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఊటుకూరు గ్రామ పంచాయతీలో శనివారం సచివాలయ కార్యదర్శి వెంకట శ్రీకాంత్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి ఊటుకూరు లోని పలు వీధులలో ర్యాలీ చేపట్టి ప్రజలకు స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. పిచ్చిమొక్కలు ఏరివేసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఈ ఓ పి ఆర్ డి హరిప్రసాద్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి పౌరుడు స్వచ్ఛతపై అవగాహన కలిగి బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సి.సి విశ్వనాధ్, వెల్ఫేర్ అసిస్టెంట్ మణికంఠ, సచివాలయ సహాయకుడు వెంకటయ్య, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం లో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి

### 26వ తేదీ వరకు ప్రజా వేదిక కార్యక్రమాలు.

### మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా.

మదనపల్లి సెప్టెంబర్ 21, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాష్ట్రం లో ఎన్డిఏ ప్రభుత్వం ఏర్పటై వంద రోజులు పూర్తి చేసుకొన్న సందర్బంగా ఈ నెల 26వ తేదీ వరకు ప్రజా వేదిక కార్యక్రమాలను కొనసాగాలని నిర్ణ యించడం జరిగిందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మదనపల్లి నియోజక వర్గంలో 21వ తేది నుండి 26వ తేదీ వరకు ప్రజా వేదిక కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహిస్తా మన్నారు. 23 వ తేది సోమవారం పోతబోలు సచివాలయం వద్ద, 24వ తేది నిమ్మన పల్లి మండలం రెడ్డివారి పల్లి సచివాలయం వద్ద, 25వ తేది రామసముద్రం మండలం ఆర్ నడింపల్లి సచివాలయం వద్ద, 26వ తేది మదనపల్లి గ్రామీణ మండలం సిటిఎం టు సచివాలయ పరిధిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమా లను నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. తద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసు కొని వాటిని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. అంతే కాకుండ వంద రోజుల పాలన లో



ప్రభుత్వం అమలు చేసిన మంచి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,నవీన్ చౌదరి, పఠాన్ ఖాదర్ ఖాన్, నాదెళ్ల శివ, సుధాకర్, భావజాన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# చెన్నూరు మండలలో స్వచ్ఛతహీ సేవ

### ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలలో

### పాల్గొన్న ఎమ్మెల్యే . పు త్తా.కృష్ణ చైతన్య రెడ్డి



కడప సెప్టెంబర్ 21(తరణం ప్రతినిధి) చెన్నూరు మండలం, ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలోని సచివాలయం నందు కమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి స్వచ్ఛతహీ సేవ కార్యక్రమములో భాగంగా చెట్లను నాటారు.చెట్లను రక్షిస్తేనే మనకు భవిష్యత్తు వుంటుంది అని, ప్రతి ఒక్కరూ కూడా చెట్లను నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మన పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకుంటేనే మనం ఆరోగ్యంగా వుండగలమని, మన ఇండ్లు, మన వీధి, మన పల్లె ఇలా అనుకొని ప్రతి ఒక్కరూ కూడా బాధ్యత తీసుకొని పరిశుభ్రంగా వుంచుకుంటే దేశం అంతా కూడా ఆరోగ్యంగా ఉంటుంది అని తెలియజేశారు. అలాగే గ్రామములో సేకరించే చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేసి ఉపాధి కూడా పొందవచ్చు అని తెలియజేశారు. కేసీ కాలువ ద్వారా చెన్నూరుమండలంలోని 9 వేలకు పైగా పొలాలకు నీరు అందిస్తున్నామని, చెరువులని కూడా నింపుతున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా చేస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించి అధికారులతో మాట్లాడి అప్పటికి అప్పుడే వాటికి పరిష్కారం చూపించిన ఎమ్మెల్యే



పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి .ఉప్పరపల్లె గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే అనే కార్యక్రమములో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో వున్న కూడా, ఒక వైపు అభివృద్ధి మరియు సంక్షేమాన్ని రెండు కళ్ళలాగా చూస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని తెలిపారు. కమలాపురం నియోజకవర్గంలోని కొప్పర్తి ఇండస్ట్రీ కారిడార్ అభివృద్ధికి చంద్రబాబు నాయుడుసహకారముతో సెంట్రల్ గవర్నమెంట్ 2 వేల కోట్లు కేటాయించడం కడప జిల్లా అభివృద్ధికి పునాది అని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజులలోనే నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చెయ్యడం.పింఛన్లు ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4000 ఇవ్వడం ఒక్కటైతే మొదటి నెల ఒక్కొక్కరికి రూ. 7000 లు చొప్పున, ఒకే రోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ. 4,408 కోట్లు పంపిణీ చెయ్యడం దేశంలోనే తిరుగులేని చరిత్ర. ప్రతి నెల ఒక్కటో తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం.పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం.ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారు. విజయవాడ నగరంవరదలలోవిలవిలలాడుతున్నప్పుడు, 10 రోజుల పాటు బస్సులో వుండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రి లాగా ప్రజలనుకాపాడుకున్నారు చంద్రబాబు అని తెలియజేశారు. ఈ కార్యక్రమములో చెన్నూరు మండల ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# సేవా కార్య క్రమాల్లో చెరగని ముద్ర

**-అలుపెరగని సమాజ సేవకు వెన్ను చూపని ఒంటరి సైనికుడు బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పిన పల్లి.**



మదనపల్లి సెప్టెంబర్ 23, 2024 ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం బ్రహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి. అనునిత్యం ప్రతిక్షణం సమాజ హితం కోసం పరి తప్పిస్తూ నేనున్నానంటూ అభయహస్తం అందించి, సమాజంలో చెరగని ముద్రను వేసుకున్నాడు. మానవసేవయే మాధవసేవ అనే సంకల్పంతో విభిన్న రంగాలలో సమాజ సేవకు శ్రీకారం చుట్టాడు. సంసార సాగరాన్ని ఇదుతూనే, వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తూ, మరోవైపు సేవా కార్యక్రమాలకు ఎక్కడ విఘాతం రాకుండా, విరామం లేకుండా ముందుకు సాగుతున్నాడు. తనను తలిచే వారికి తలలో నాలుకగా తానున్నానంటూ అండగా నిలబడి ఆదుకోవడం తన వంతు బాధ్యతగా నిర్వహిస్తున్నాడు అప్పినపల్లి. ఎంతటి దూరమైనా మోయలేని బరువైన ఒక్కడే, ఒక్కడైన ముందుకు రాకున్నా, వెను తిరగక, వెన్ను చూపక ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు అందుకోవడం అయన వంతుగా మారింది. తొలుత తమ జాతి స్వప్రయోజనాల కోసం తమ జాతి బిడ్డలు రాణించేలా నైపుణ్య పంతులుగా తీర్చిదిద్దడం కోసం ఆలోచించాడు అడుగులు వేశాడు. జాతి అభ్యున్నతి కోసం బరువు బాధ్యతలను ఇప్పటికీ తన భుజస్కందాలపై మోస్తున్నాడు. రోజు రోజుకు బాధ్యతల బరువు భారం మోయలేనంతగా పెరిగిన, బరువులో భాగస్వాములు కావడానికి ఎవ్వరూ అండగా లేకున్నా, ముందుకు రాకున్నా, తన ప్రయాణాన్ని బాధ్యతలను విస్మరించకుండా విడవకుండా ముందడుగు వేస్తున్నాడు, ఆయనే బ్రాహ్మశ్రీ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి. అదే క్రమంలో అందత్వం ప్రజలకు శాపం కాకూడదన్న సంకల్పం ఆయన గుండెల్లో కదిలించింది. మదనపల్లె లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి వేలాది మందికి కంటి వెలుగులై మదనపల్లెలో చరిత్రను తిరగ రాశాడు. ఆయన మొదలుపెట్టిన ప్రయత్నం ప్రహసనంగా మారి మరెందరి కో కంటి వెలుగులు అందించే రాచ బాటలు వేశారు. ఆయన చేపట్టిన తొలి ప్రయత్నం లోనే లయన్స్ డిస్టిక్ లో మదనపల్లి ని ప్రథమ స్థానంలో నిలిపి సమాజ హితం కోసం సేవలు అందించాలను కొనే వారికీ మార్గదర్శి గా సరి కొత్త నిర్వచనం అందించారు. అదేవిధంగా పాడి రైతాంగానికి వెన్నెముకై పాడి పశువుల ఆరోగ్యానికి భగీరథ ప్రయత్నం చేపట్టి పశుసంపద సంరక్షణకు శ్రీకారం చుట్టాడు. పశుసంవర్ధక శాఖ సహకారం తీసుకుని మరియు పశువైద్యుల తో కలిసి అనేక శిబిరాలు నిర్వహించి పశువుల ఆరోగ్యానికి పెద్ద పీట వేయడమే కాకుండ ఉచితంగా పశువులకు కావాల్సిన మందులను అందించి పాడి రైతులకు అండగా నిలిచాడు. పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ద్వారా నే సాధ్యమని తలంచి ఈ ఏడాది వర్షాకాలంలో నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో లక్ష ఆయిల్ సీడ్ బాల్స్ వేయించారు. గ్రామీణ శివారు ప్రాంతాలు, వ్యవసాయ బంజరు భూములు, అటవీ ప్రాంతాల్లో వీటిని విరివిగా వినియోగించారు. ప్రకృతి వైపరీత్యాల నివారణకు, వాయు కాలుష్యం, శబ్ద కాలుష్యాన్ని నియంత్రించడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని విద్యార్థి యువతతో కలిసి చేపట్టేందుకు సమాయాతం అవుతున్నారు. గతంలోనూ ఈయన చేపట్టిన సేవా కార్యక్రమాలకు కొదవలేదు. ప్రపంచాన్ని కుదిపేసిన కోవిడ్ మహమ్మారి కోరలు చాచిన సమయంలో పేదలకు అండగా నిలవడంలో అగ్ర భాగాన నిలిచారు. ఇందులో భాగంగా పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులను క్రమం తప్పకుండా అందించడం, కూరగాయలు వితరణ చేయటం, కోవిడ్ మహమ్మారి ప్రభావం చూపినన్ని రోజులు ప్రతిరోజు క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమం కొనసాగించడం ద్వారా మానవసేవకు మాధవుడై మానవత్వాన్ని చాటి చెప్పాడు. అంతే కాకుండా గ్రామీణ పేద విద్యార్థులను చదువుకునే లా ప్రోత్సహించడానికి విద్యా సంవత్సరంలో వారికి కావాల్సిన విద్యాసామాగ్రిని సమకూర్చి అందజేయడం అనవాయితీగా కొనసాగిస్తున్నారు. అలాగే వారిలో దాగి వున్న క్రీడా ప్రతిభను వెలికి తీసేలా క్రీడల పోటీలు ఏర్పాటు చేస్తూ, నగదు ప్రోత్సాహక బహుమతులతో వెన్ను తట్టి ప్రోత్సహించడం జరుగుతొంది. అంతే కాకుండా పేద అనాధ పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలన్న సదుద్దేశంతో అన్నదాన వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతూ ఆలయాలకు కావాల్సిన వనరులను చేకూర్చడం ప్రసాద వితరణ, అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటుచేసి భక్తులు ప్రజల్లో ఆధ్యాత్మిక భక్తి భావాలను పెంపొందించారు.

# ఆక్రమిత భూములను చదును చేసిన అధికారులు





ఒంటిమిట్ట సెప్టెంబర్ 21 తరణం విలేకరి గత నెల ప్రజా సమస్యల ప్రజా వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ దృష్టికి ఒంటిమిట్ట మండలం గంగ పేరూరు పంచాయతీలోని భూ సమస్యలను తీసుకుని వెళ్లడం జరిగింది. గంగ పేరూరు పంచాయతీ పరిధిలోని చిన్న చెరువులో 20 ఎకరాలకు పైగా కొందరు నాయకులు భూ అక్రమణ చేశారని వారికి వివరించారు భూ అక్రమాలకులపై ఆర్డీవో,ఎమ్మార్వో కి ఆదేశాలు రావడంతో చిన్న చెరువు ప్రాంతానికి రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ సర్వేయర్,వీఆర్వో పరిశీలించి 20 ఎకరాలకు పైగా భూ ఆక్రమణ జరిగిందని మండల తాసిల్దార్ వారికి అందజేయడంతో వేగవంతంగా స్పందించి.20 పైగా ఎకరాల భూమి సాగు చేసుకుంటున్న రైతులకు నోటీసులు అందించి భూమిలో ఉన్న చొప్ప వరి వంటి పంటలను జెసిబి సహాయంతో రెవెన్యూ శాఖ అధికారులు,ఇరిగేషన్ అధికారులు,పోలీసు దగ్గరుండి శనివారం తొలగించారు.

# ఎన్సిసి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరము

**-క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ కిషన్ దత్**



కడప సెప్టెంబర్ 21 (తరణం ప్రతినిధి)30వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఏడవ కంబైండ్ ఆన్వల్ ట్రైనింగ్ క్యాంప్ లో భాగంగా రక్తదానం శిబిరమును ఏర్పాటు చేసినట్లు క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ కిషన్ దత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సిసి క్యాడెట్లుకు రక్తదానంపై అవగాహన కల్పించి , సీనియర్ క్యాడెట్లు రక్తదానం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంపు కమాండెంట్ పసుపుల రాజశేఖర్, సీటీవో లు పవన్, సురేందర్ నాయక్ , హైదర్, పరేడ్ శిక్షకులు సుబేదార్ మేజర్ అనిల్ కుమార్, సి ఎల్ రెడ్డి, కొండారెడ్డి, బస్నెట్, రిమ్స్ సిబ్బంది, ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్థికాభివృద్ధికి ప్రణాళికను రూపొందించండి

**-స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ -2047 పై ప్రణాళిక రూపకల్పనపై పవర్ పాయింట్ ద్వారా వివరణ**

**-ఈ నెల 30 నాటికి మండల విజన్, అక్టోబర్ 15 నాటికి జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి**





కడప, సెప్టెంబర్ 21( తరణం ప్రతినిధి ) స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047 ఆశయ సాధనలో భాగంగా జిల్లా ఆర్థికాభివృద్ధికి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా ముందడుగు వేయాలి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సభాభవన్ లో స్వర్ణ ఆంధ్ర విజన్- 2047 ప్రణాళిక రూపకల్పనపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి డిఆర్వో గంగాధర్ గౌడ్ తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూర దృష్టితో విజన్ ఆంధ్ర 2047 తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లాను అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు ఈ నెల 30వ తేదీలోగా మండల విజన్ ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటికి అమలు చేయడానికి నూతన ఆలోచనలతో జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించి అక్టోబర్ 15 వతేది నివేదించాల్నారు. స్వర్ణాంధ్ర- స్వర్ణ కడప 2047 పై పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలు తమ అభిప్రాయాలను తెలిపే విధంగా క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ అభిప్రాయ.సేకరణను విస్తృతంగా పబ్లిక్ లోకివెళ్లేలా చేయాలన్నారు. జిల్లాలోని 36 మండలాలు, ఏడు మున్సిపాలిటీ, కడప కార్పొరేషన్ లో జిల్లా విజన్ ప్లాన్ పై ఫీడ్బ్యాక్లు సేకరిస్తామని అన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు ఈనెల 30 నాటికి మండల విజన్ యాక్షన్ ప్లాన్ ను రెడీ చేసి అందజేయాలన్నారు. ప్రతి రంగంలో 15% గ్రోత్ రేటింగ్ ను నిర్దేశించుకోవాలన్నారు.జిల్లాలో దేశ ప్రఖ్యాతి గంతించిన పరిశ్రమలు ఉన్నాయని, ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చర్ క్లస్టర్ కల్గిన కొప్పర్తి పారిశ్రామికవాడ పారిశ్రామిక ప్రగతికి సోపానాలు కానున్నాయన్నారు. అలాగే జిల్లాలో సోలార్, విండ్ వంటి రెన్యువల్ ఎనర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే జిల్లాలో హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉన్నందున ఆదిశగా అభివృద్ధి కి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో అపారమైన ఖనిజ నిధులు ఉన్నందున వాటి వృద్ధికి ఆర్థిక ప్రణాళికలు తయారు చేయాలన్నారు. జిల్లాలోని టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలో దాదాపు 30 శాతం అటవీ అడవులు విస్తరించి ఉండటంతో వాటి నుంచి ఎకో టూరిజం ద్వారా ఆదాయ వనరులు సమకూరేలా ప్రణాళికల రూపొందించాలన్నారు. ఈ నెల 21 నుంచి వచ్చే నెల అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజాప్రతినిధులు రైతులు, జిల్లా ప్రముఖులతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు తీసుకొని జిల్లా ప్రణాళికలో పొందుపరుస్తామన్నారు. అలాగే విద్యాసంస్థలలో విజన్ ఆంధ్ర 2047 కాంపిటీషన్స్ కండక్ట్ చేస్తామని తెలిపారు. జిల్లా విజన్ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, రూరల్ డెవలప్మెంట్, ప్లానింగ్, అగ్రికల్చర్, సర్వీస్ సెక్టార్ వంటి రంగాలలో అనుభవం ఉన్న విద్యార్థులను భాగస్వాములను చేయాలని అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించడానికి లక్ష్యాలను నిర్దేశించుకుని జిల్లా ఆర్థికాభివృద్ధి, తలసరి ఆదాయం పెంచేలా కీలకమైన శాఖలన్నీ సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు వెంకటపతి, శ్రీనివాసులు, చంద్రమోహన్, వెంకటేశం, ఎస్డీసి కౌసర్ భాను, జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, సీపీవో వెంకట్రావు, జిల్లా వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.నాగరాజు, డి.ఆర్.డి.ఎ పి.డి ఆనంద్ నాయక్, మెప్మా పీడీ సురేష్ రెడ్డి, ఎస్సి కార్పోరేషన్ ఈడి డా. బ్రహ్మయ్య, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, ఎన్.ఐ.సి విజయ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**ఏబీవీపీ**




కడప సెప్టెంబర్ 21 (తరణం ప్రతినిధి) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడప నగర శాఖ ఆధ్వర్యంలో స్థానిక వై జంక్షన్ సర్కిల్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కడప జిల్లా కన్వీనర్ మాణిక్యరాజు మాట్లాడుతూ జీవో నం 77 రద్దు చెయ్యాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని, తల్లికి వందన పథకాన్ని వెంటనే అమలు చేయాలని, పి పి పి విధానాన్ని వెనక్కి తీసుకోవాలని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లలో మౌలిక వసతులు కల్పించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.